మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

సోమవారం MONDAY | 30.10.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+16/12 Pages: 12 +4+16/12 t | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 145 వెల (Price) రూ.6.50 | PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD www.ntnews.com /ntdailyonline


# కరెంటు మూడు గంటలు చాలా?

## రైతుబంధు దుబారానా?.. కాంగ్రెస్ నేతలు అదే అంటున్నరు.. మరి మీరేమంటరు?: కేసీఆర్ సూటి ప్రశ్న

కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మితే మునుగుడే

కర్ణాటక పీసీసీ అధ్యక్షుడికి కొంచెమైనా సిగ్గుందా!

రైతులకు 24 గంటల కరెంట్ ఇచ్చేటోళ్లు..

5 గంటలిచ్చే రాష్ట్రానికిపోయి చూడాల్నట!

తెలంగాణకు బీఆర్ఎస్సే శ్రీరామరక్ష : కేసీఆర్

### • ఐదు గంటల కరెంటు

కర్ణాటకలో వ్యవసాయానికి ఐదు గంటల కరెంటు ఇచ్చేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉన్నది. ఈ 5 గంటల కరెంటు కూడా పొద్దున, సాయంత్రం, రాత్రి.. మూడు షిఫ్టుల్లో సరఫరా చేస్తాం.

**- కర్ణాటక సీఎం సిద్దరామయ్య**

### • అంతకు మించి ఇయ్యలేం

కర్ణాటకలో రైతులకు మేం 5 గంటల కరెంటు ఇస్తున్నం. 7 గంటలనుకున్నా.. 5 గంటలకు మించి ఇవ్వలేకపోయినం. తెలంగాణ నేతలు వచ్చి చూడండి. అందుకు బస్సులు పెడుతం.

**- కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్**

### • మూడు గంటలు మస్తు!

తెలంగాణలో 3 ఎకరాలలోపు ఉన్న రైతులే ఎక్కువ. కాబట్టి రైతులందరికీ 3 గంటల కరెంటు ఇస్తే సరిపోతుంది. ఇప్పుడు ఇస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్తు అవసరం లేదు.

**- పీసీసీ అధ్యక్షుడు రేవంత్**

కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం 5గంటలే కరెంటిస్తున్నది. ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ నిన్న తెలంగాణకు వచ్చి మరీ ఒప్పుకొని పోయిండు. ఇక్కడ కూడా 3 గంటల కరెంటిస్తే చాలని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అంటున్నడు. మరి మీరేమంటరు? రైతుబంధు దుబారా.. ధరణి దండగ అంటున్న కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మితే మనకూ కర్ణాటక గతేపడ్తది.

– సీఎం కేసీఆర్













# కాంగ్రెస్‌కు ఓటేసి తప్పు చేసినం

ఆ పార్టీ మాటలు నమ్మి మోసపోయినం

ఇంట్లోవాళ్లూ అదే మాట అంటున్నరు

కరెంట్, నీళ్లు లేక పంటలు ఎండినయ్

ఐదు గంటలకు మించి కరెంటిస్తలేరు

కర్ణాటక పల్లెల్లో అన్నదాతల ఆవేదన

కాంగ్రెస్‌కు ఓటేసినందుకు పశ్చాత్తాపం

రైతులను ఆదుకోవడంలో తెలంగాణ

సీఎం కేసీఆరే నంబర్‌వన్ అని వెల్లడి



కర్ణాటకలోని బుదనాల క్యాంప్‌లో కరెంటు లేక, నీళ్లు అందక ఎండిపోయిన తన జొన్నచేనును చూపుతున్న రైతు బురిగిపల్లి నరేశ్

కర్ణాటకలో కాంగ్రెస్ సర్కారు గద్దెనెక్కి ఐదు నెలలైనా కాలేదు.. అప్పుడే అన్నదాతను అరిగోస పెడుతున్నది. ఐదు గంటలు కూడా కరెంట్ ఇవ్వకపోవడంతో కండ్లముందే ఎండుతున్న పొలాలను చూసిన కన్నడ రైతులది అంతులేని ఆవేదన. కాంగ్రెస్‌ను గెలిపించి తప్పు చేశామని, కల్లబొల్లి మాటలు విని మోసపోయామని లబోదిబోమంటున్నారు. హస్తం పార్టీని గెలిపించినందుకు పశ్చాత్తాపం చెందుతున్నారు.

కన్నారి (సిందనూర్– కర్ణాటక) నుంచి వెల్జాల చంద్రశేఖర్

కర్ణాటక, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పాలనలో కర్ణాటక రైతు చిత్తవుతున్నాడు. ఓ వైపు వర్షాభావ పరిస్థితులు, మరోవైపు విద్యుత్తు సమస్యతో లక్షలాది ఎకరాల్లో సాగు చేసిన పంటలు ఎండిపోవడంతో దిక్కుతోచని రైతన్న కన్నీరుపెడుతున్నాడు. ప్రత్యామ్నాయ చర్యలతో పంటలను కాపాడాల్సిన కాంగ్రెస్ సర్కారు చేతులెత్తేసింది. దీంతో కర్ణాటక అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరంగా తయారయ్యింది. మునుపెన్నడూ తాము › 9వ పేజీలో



ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గంలోని జాతర్లలో ప్రచారానికి వెళ్లిన బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్‌తో మాట్లాడుతున్న రైతు గంగయ్య

## 3 గంటలు యాడ సాల్తది?

తెలంగాణల ఇప్పుడు కరెంటు సమస్యనే లేదు.. 2 పంటలు పండిస్తున్న..

3 గంటల కరెంటిచ్చే కాంగ్రెస్ మాకెందుకు?: రైతు గంగయ్య › 9